## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

**అనంతపురం, జూన్ 22 నవభూమి** ఈనెల 23వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి %వీవవనిశీయివ.ఖజూ.స్త్రశీజ.అఅ% (మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. అలాగే అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని సూచించారు.



## భాష్యంలో యోగా సందడి..తగ్గిన ఒత్తిడి



**ఆదోని,జూన్22(నవభూమిప్రతినిధి):** ఆదోని భాష్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందడి మొదలయింది. దీంతో నిత్యం ఉండే చదువుల ఒత్తిడి కాస్త తగ్గింది. ప్రిన్సిపాల్ సురేంద్రబాబు ఆధ్వర్యంలో యోగాసానాలు వేసేందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉదయాన్నే తరలివచ్చారు. మాస్టర్ కేశవ్ అందిరి చేత యోగాసనాలు వేయించారు. ప్రిన్సిపాల్ సురేంద్రబాబు మాట్లాడుతూ యోగా అనేది ధర్మం కాదు. విద్య, జ్ఞానం. విద్య వల్ల మనిషి ఎదుగుతాడు. అందుకే అది యోగా విద్య. మనిషికి లభించిన గొప్ప బహుమానం అని ప్రిన్సిపాల్ సురేంద్రబాబు తెలిపారు. ఈ యోగా కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష, వైస్ ప్రిన్సిపాల్ భార్గవ్ పవన్, శంకర్, పవిత్ర, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన తిరుపతి డిఐపిఆర్ఓకి ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభ



**అనంతపురం, జూన్ 22 నవభూమి** అనంతపురం ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓగా పనిచేస్తూ తిరుపతికి సాధారణ బదిలీపై వెళ్లిన డిఐపిఆర్ఓ పి.గురుస్వామిశెట్టి దంపతులకు ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభను ఆదివారం వివేకానంద యోగ కేంద్రం ఆధ్వర్యంలో నగరంలోని ఆర్ట్స్ కళాశాల ఆవరణంలో నిర్వహించారు. డిఐపిఆర్ఓ, శ్రీమతి రేణుక దంపతులకు మెమెంటోలను అందజేసి వివేకానంద యోగ కేంద్రం గురువు ఆంజనేయులు, అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, గురువు డా.శ్రీనివాస్, దివాకర్, డా.లక్ష్మీనారాయణ, తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తిరుపతి డిఐపిఆర్ఓ మాట్లాడుతూ తమ జీవితంలో మర్చిపోలేని విధంగా ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభను నిర్వహించడం పట్ల వివేకానంద యోగ కేంద్రం గురువులకు, యోగా మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నగరంలోని పిటిసి గ్రౌండ్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా, ఇందులో వివేకానంద యోగా కేంద్ర మరియు యోగాసన అసోసియేషన్ స్పోర్ట్స్ అసోసియేషన్ లు పాల్గొని సహకారం అందించడం పట్ల వివేకానంద యోగ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ లను అభినందిస్తూ ఎం.రాజశేఖర్ రెడ్డిని, దివాకర్, వై.ఆంజనేయులను ఆదివారం ఆర్ట్స్ కాలేజ్ యోగ సాధకులు అందరూ కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యోగ సాధకులు పరదేశి నాయుడు, మల్లికార్జున, గురు స్వామి, రమణ, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయురాలినీ సత్కరించిన గ్రామస్తులు

**మామిడికుదురు . జూన్22. నవభూమి.** మామిడికుదురు మండలం అప్పనపల్లి బాడవలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 8 సంవత్సరాలు సుదీర్ఘ కాలంపాటు ఉపాధ్యాయిరాలుగా పనిచేసిన కుడిపూడి అరుణ జ్యోతి నీ ఆదివారం ఉచ్చులవారి పేట అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు..విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు అందించి బదిలీపైన వేరే పాఠశాలకు వెళ్తున్న ఉపాధ్యాయునికి వీడ్కోలు పలుకుతూ ఆమె చేసిన సేవలను కొనియాడారు . ఎనిమిదేళ్ళ పాటు ఏటువంటి వివాదాలు లేకుండా గ్రామస్తులు అందర్నీ సమన్వయం చేసుకుంటూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తూ, విద్యార్థులకి భోధన చేస్తూ, కీర్తిని గడించారని అన్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తే చిరస్థాయిగా నిలుస్తారని అంబేద్కర్ యువజన సంఘం ప్రెసిడెంట్ గెద్దం వేంకటేశ్వర రావు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ వైస్ ప్రెసిడెంట్ యాన్నాబత్తుల రాజేష్, సెక్రటరీ కారుపల్లి సత్యనారాయణ, పాఠశాల చైర్మన్ చిట్టాబత్తుల నాగరాజు, ఉపాధ్యాయులు విప్పర్తి మోహనరావు, కారుపల్లి కళ్యాణ్ బాబు, అంగన్వాడీ టీచర్ గెద్దం పళ్ళాలమ్మ, స్థానికులు బత్తుల జనార్దన్, నీతిపూడి మహేష్, ఇసుకుపట్ల రాము, పైడి గణేష్, బత్తుల పూర్ణ చంద్రరావు, నీతిపూడి నాగరాజు, నాగాబత్తుల సురేష్, చిట్టాబత్తుల వెంకటేష్,మట్టా వెంకటేష్. బత్తుల నాగేశ్వర రావు,మధ్యాహ్న భోజన వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు..



## బియ్యం మాఫీయాలో

# దోషులెవరు? నిగ్గు తేల్చాల్సిందే

- హైకోర్టు సీనియర్ అడ్వకేట్ బి.పురుషోత్తమరెడ్డి
- బియ్యం మాఫీయ కేసులో హైకోర్టులో పిల్
- అందరి గుండెలు గుబిల్
- ఇది విఠలాచార్య సినిమానా?



**ఆదోని,జూన్21(నవభూమిప్రతినిధి):** సీజ్ చేసిన గోడౌన్ నుంచి 1500 బియ్యం బస్తాలు మాయమయితే ఇంతవరకు దోషులెవరో తేల్చకపోవడం దారుణమని హైకోర్టు సీనియర్ న్యాయవాది బి.పురుషోత్తమ రెడ్డి అన్నారు. బియ్యంమాఫీయాను నడిపిస్తున్నది ఎవరు? దీని వెనుక ఉన్న వారు ఎంతటి వారయినా సరే నిగ్గు తేల్చాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ఎవరు ఉన్న సరే వారిని కూడా శిక్షించాల్సిందేనని అన్నారు. 1500బియ్యం బస్తాల విలువ బయట మాఫీయా మార్కెట్లో దాదాపు 75 లక్షల విలువగా తన దృష్టికి వచ్చిందన్నారు. పట్టుబడిన బియ్యం విలువనే 75 లక్షలు..ఇక ఇప్పటివరకు పట్టుబడకుండా తరలించిన బియ్యం బస్తాలు ఎన్నో. ఎన్ని లక్షలో.. నిగ్గు తేల్చాల్సిందే నన్నారు. అటు రెవెన్యూ అధికారులు, ఇటు రాజకీయ నాయకులు మరోవైపు పోలీసులు అందరూ గమ్మున కూర్చుండిపోతే ఎలా? అంటూ ఆయన ప్రశ్నించారు. అందుకే ఉన్నత న్యాయ స్థానం హైకోర్టులో ఈ విషయమయి పిల్ (పబ్లిక్ లిటిగెంట్ పిటిషన్) వేస్తున్నట్టు తెలిపారు. దోషులు ఎవరో తేలేంతవరకు ఎవరిని వదిలేది లేదని అన్నారు. ఇది చాలా సీరియస్ మ్యాటర్ అని అన్నారు. అసలు సీజ్ చేసిన గోడౌన్ నుండి బియ్యం బస్తాలు ఎట్లా పోతాయ్..పోవడానికే వీలు లేదు. రాత్రికి రాత్రి 1500 బియ్యం బస్తాలు మాయం కావడానికి ఇది ఏమయినా విఠలాచార్య సినిమానా? ఈ కేసులో సీజ్ చేసిన అధికారి ఉద్యోగం ముందు పోతుంది. ఇది వైసీపీ వాళ్లు చేసినా..బిజేపీ వాళ్లు చేసినా ..టిడీపీ వాళ్లు చేసినా .. జనసేన వాళ్లు చేసినా తప్పు తప్పే! ఈ విషయంలో హైకోర్టులో పిల్ ఫైల్ చేస్తా! ఇక్కడ



బియ్యం ఎవరు తిన్నారు అని కాదు ఎంత తిన్నారు అన్నది ముఖ్యం! పోలీసులు విచారణ చేస్తున్నామని అంటున్నారు. విచారణ చేయి కాని ఈ లోపల అరెస్టు చేయాలి కదా? ఎవరినీ అరెస్టు చేయకపోవడం ఏమిటీ? విచారణ అన్నది ఎప్పుడంటే మయినర్ అఫెన్స్ అప్పుడే విచారణ!! విచారణ చేసేలోగా ఇంకా 1500 సంచులు పోవాలా? ఇది ప్రిలిమినరి అఫెన్స్ చేసే విచారణ కాదు. ఇది ప్రిడికేట్ చేసే ఎంక్వయిరీ. అంటే ఖూనీ చేసే ముందు ఇంటి చుట్టూ తిరిగి చేసే రెక్కీని ప్రిడికేట్ అంటారు. దాని తర్వాత వచ్చేది ఎన్‌ఫోర్స్‌మెంట్ డయిరెక్టర్, ఇన్‌కంట్యాక్స్ అవన్నీ వస్తాయి. అసలు ఈ సంచులు ఎక్కడికి పోయినాయి? ఐదో పదో సంచులు అనుకుంటే ఏదో చిన్న దొంగతనం అనుకోవచ్చు. కానీ ఏకంగా 1500 బస్తాలు మాయమయ్యాయి అని చెబితే అది విఠలాచార్య సినిమా అనుకోవాలా? కాకినాడలో పవన్‌కళ్యాణ్ సొంతంగా వెళ్లి బియ్యంను సీజ్ చేయించి వచ్చాడు. మరి ఇప్పుడు ఆదోనిలో ఏ పవన్‌కళ్యాణ్ వచ్చి సీజ్ చేయించాలి? అందుకే హైకోర్టులో పిల్ (పబ్లిక్ ఇంట్రెస్ట్‌లిటిగేషన్) వేస్తున్నా. అసలు దోషులెవరో బయటకు రావాల్సిందే. ఇప్పుడు బయటకు వచ్చింది ఒకటి. ఇంకా ఇలాంటివి ఎన్ని జరిగాయి? రాజకీయ పార్టీలకు లేదా రాజకీయ వ్యక్తులకు సంబంధం లేకుండా ఎంతటి వారయినా దోషులను శిక్షించాల్సిందే అంటూ బి.పురుషోత్తమరెడ్డి సీరియస్‌గా తీసుకున్నారు.

## ఏఐటీయుసీ అధ్యక్షులుగా శ్రీనివాసరావుని

# బాధ్యతలనుంచి తొలగింపు

- ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్యామ్యూల్


**బాపట్ల - నవభూమి :** బాపట్ల నియోజకవర్గ ఏఐటీయుసీ అధ్యక్షులుగా కొనసాగుతున్న సన్నుమూరి శ్రీనివాసరావుని ఏఐటీయుసీ నుంచి తప్పించడం జరిగినదిని ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్యామ్యూల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐటీయుసీ కార్యక్రమాలకి వ్యతిరేఖంగా పని చేయడం వలన ఆయనను పూర్తిగా నిలిపి వేశామన్నారు. ఏఐటీయుసీ ఏర్పడి దాదాపుగా 104 సంవత్సరాలు అయింది అప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా దేశవ్యాప్తంగా కార్మిక సమస్యలపైన ప్రజాసంఘాలుగా అనేక కార్మిక సంఘాల సమస్యల్ని పరిష్కరించిదన్నారు. భారతదేశంలో కార్మిక చట్టాన్ని రూపొందించి అనేక ఉద్యమాల ద్వారా ప్రభుత్వాన్ని నిలదీసి హక్కులను సాధించినటువంటి ఘనత ఏఐటీయుసీ కే దక్కుతుందన్నారు. కార్మికులు కష్టపడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్ని ఈనాటి ప్రభుత్వం అన్ని చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి దేశం అంతా కూడా 8 గంటల పనిదినం సాధించుకున్నటువంటి చట్టాన్ని 10 గంటలుగా ప్రవేశ పెట్టబోతున్నా విధానాన్ని అందరం కూడా వ్యతిరేకించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. 1886 సంవత్సరంలో 8 గంటల పని దినం కోసం అనేక మంది పోరాడి అసువులు బాసి ఆనాడు గుర్తుగా ఉన్నటువంటి మేడేని నేటి వరకు కూడా ప్రపంచవ్యాప్తంగా కార్మిక దినోత్సవాలు జరుపుకుంటున్నారన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాలుగు లేబర్



కోడ్స్ తీసుకొచ్చి వాటిని అమలు చేసే పనిలో పనిగంటలో 10 గంటలకు పెంచడానికి తీసుకున్న నిర్ణయాన్ని ఏఐటీయుసీ పూర్తిగా వ్యతిరేకిస్తుదన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబునాయుడు కూడా క్యాబినెట్ తీర్మానం చేసి 10 గంటలు పని చేయాలని చెప్పేసి అదే విధంగా స్త్రీలు కూడా రాత్రి సమయాల్లో షిఫ్ట్ డ్యూటీలు తప్పకుండా చేయాల్సిందేనని ఒక నిర్ణయం తీసుకోవడం కూడా అది చాలా బాధాకరమైన విషయమన్నారు. స్త్రీలు నైట్ షిఫ్ట్ చేయడం అనేది సరైన పద్ధతి కాదని,ఉదయం 8 నుంచి రాత్రి 9 వరకు చేయవచ్చు కాని బలవంతంగా నైట్ డ్యూటీలు చేయాలని చెప్పేసి ఒక నిబంధన తీసుకురావడం అనేది అత్యంత దారుణమైన విషయం దీన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ నియోజకవర్గ కార్యదర్శి మామిడి బత్తుల అశోక్,పి.ఫణి తదితరులు పాల్గొన్నారు.

# ఢీకొట్టింది జగన్ కారే

- డ్రైవర్ ఏ1, జగన్ ఏ2గా కేసు నమోదు
- కారులో ఉన్న పీఏ, వైవీ, పేర్ని, రజనిపైనా..
- వీడియోల ఆధారంగా నిందితుల గుర్తింపు
- కారు టైరు కింద వ్యక్తి పడ్డారని చూసీ
- పట్టించుకోని జగన్, వైసీపీ నేతలు
- న్యాయ సలహాతో కేసు నమోదు: ఎస్పీ
- సింగయ్యను ఢీకొట్టింది జగన్ కారే
- మాజీ సీఎంను ఏ-2గా చేర్చిన పోలీసులు
- కారు డ్రైవర్, పీఏ, వైవీ, పేర్ని, రజనిపైనా కేసు
- గుంటూరు ఎస్పీ సతీశ్‌కుమార్ ప్రకటన



**గుంటూరు-నవభూమిబ్యూరో:** జగన్ రెంటపాళ్ల పర్యటన సందర్భంగా ఈ నెల 18న గుంటూరు నగర శివారు ఏటుకూరు బైపాస్ రోడ్డు వద్ద జగన్ కారు ఢీకొని తొక్కుకుంటూ పోయిన ఘటనలో వైసీపీ దళిత కార్యకర్త సింగయ్య మరణించడానికి మాజీ సీఎం జగన్ సహా ఆరుగురు కారణమని పోలీసులు ప్రకటించారు. ఈ కేసులో ఆయన్ను ఏ-2గా చేర్చారు. కారు డ్రైవర్ రమణారెడ్డి (ఏ-1), జగన్ పీఏ కె.నాగేశ్వరరెడ్డి (ఏ-3), ఎంపీ వైవీ సుబ్బారెడ్డి (ఏ-4), మాజీ ఎమ్మెల్యే పేర్ని నాని (ఏ-5), మాజీ మంత్రి విడదల రజని (ఏ-6)ని కూడా చేర్చి ఆ కేసులో సెక్షన్లను మార్చారు. తొలుత మృతురాలి సింగయ్య భార్య లూర్దుమేరీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బీఎన్ఎస్ 106(1) సెక్షన్ (నిర్లక్ష్యం కారణంగా మరణం) ప్రకారం కేసు నమోదు చేశారు.తాజాగా లభించిన ఆధారాల ప్రకారం బీఎన్ఎస్ సెక్షన్లు 105 (నేరపూరిత హత్య-ఉద్దేశపూర్వకంగా మరణానికి లేదా తీవ్ర గాయాలకు కారణమవడం), 49 నేరానికి (ప్రేరేపించడం) కింద మార్చారు. ఆదివారం రాత్రి గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో రేంజ్ ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠితో కలసి జిల్లా ఎస్పీ సతీశ్‌కుమార్ ఈ వివరాలు వెల్లడించారు. 'పల్నాడు పర్యటనకు వెళ్తున్న క్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాలసాని కిరణ్‌కుమార్ పిలుపు మేరకు గుంటూరు రూరల్ మండలం వెంగళాయ పాలెం గ్రామానికి చెందిన చీలి సింగయ్య కూ డా అక్కడకు వచ్చారు. సింగయ్య రోడ్డు పక్కన నిలబడి కారుపై పూలు చల్లేందుకు ప్రయత్నిస్తుండగా, వేగంగా వచ్చిన జగన్ కారు ఆయన్ను ఢీ కొట్టింది. ఆయన కింద పడిపోగా కారు ముందు చక్రం ఆయన మెడను తాకుతూ కొద్దిగా ముందుకు వెళ్లింది. పార్టీ కార్యకర్తలు పెద్దగా అరుస్తూ డ్రైవర్‌ను అప్రమత్తం చేసినా అతడు కొద్దిసేపు నిర్లక్ష్యంగానే కారును ముందుకు పోనిచ్చారు.

దీంతో సింగయ్య పక్కటెముకలు విరిగి ఊపిరితిత్తుల్లో గుచ్చుకున్నాయి. అక్కడ గుమిగూడిన స్థానికులు, వైసీపీ కార్యకర్తలు పెద్దగా కేకలు వేసి డ్రైవర్‌ను హెచ్చరించడంతో కారును వెనక్కి నడిపి టైర్ కింద ఉన్న సింగయ్యను బయటకు తీశారు. కారు కింద సింగయ్య పడిన విషయం, కారు కింద నుంచి ఆయన్ను బయటకు తీసిన దృశ్యాలను డ్రైవర్‌తో పాటు కారులో ఉన్న వారంతా ప్రత్యక్షంగా చూస్తూనే ఉన్నారు. ఈ మొత్తం వ్యవహారం జగన్ దృష్టిలో కూడా ఉంది. అయినప్పటికీ వారు కనీసం కారు ఆపి కిందకు దిగడం గానీ, గాయపడిన సింగయ్యను పరిశీలించి ఆస్పత్రికి పంపడం గానీ చేయలేదు. ముందుకు వెళ్లిపోయారు. తర్వాత కొద్దిసేపటికే సింగయ్య మృతి చెందారు.జగన్ కాన్వాయ్‌లో కారు ఢీకొని సింగయ్య మరణించినట్లు వార్తలు వచ్చినప్పటికీ కేసు నుంచి తప్పించుకోవాలనే ఉద్దేశంతో జగన్, కారులో ఉన్న మాజీ మంత్రులు, ఎంపీ తదితరులు మిన్నకుండిపోయారు. వాస్తవానికి పోలీసులు జగన్‌కు 11 వాహనాలతో కూడిన కాన్వాయ్‌తో పాటు అదనంగా మూడు వాహనాలకు మాత్రమే అనుమతించారు. కానీ నిబంధనలకు విరుద్ధంగా సుమారు 50 వాహనాల్లో ఆయన తన అనుచరులు, నాయకులతో తాడేపల్లి నుంచి బలప్రదర్శనగా బయల్దేరారు. అంతేగాక ఎక్కడా వాహనాలను ఆపకూడదన్న నిబంధనను కూడా ఉల్లంఘించారు. తమ కారు కింద కార్యకర్త పడినట్లు చూసినప్పటికీ లోపల ఉన్న వారంతా ఉద్దేశపూరకంగానే మిన్నకుండిపోయారు. ఆ తర్వాత కూడా వాస్తవం చెప్పలేదు. చివరకు పోలీసులు ఆధారాలు సేకరించి వీడియో దృశ్యాల ఆధారంగా నిందితులను గుర్తించారు.

## తల్లికి వందనం పేదలకు వరం

### రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసులు చంద్రమోహన్



**అనంతపురం జూన్ 22 నవభూమి** తల్లికి వందనం పథకం అమలు రాష్ట్రములోనే ఓ చారిత్రాత్మకం.ఇది పేదలకు ఒక వరం అని,ఈ పథకంతో పేదల ఇంట ఎంతో ఆనందం నెలకొందని రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసూలు చంద్రమోహన్ అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిజం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో చదువుకునే ప్రతి విద్యార్థికి ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి వారి తల్లుల బ్యాంకు ఖాతాలో 13 వేల రూపాయలు వేయడం జరిగింది. పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన మాటను నిజం చేస్తూ ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారు. దీనివల్ల రాష్ట్రంలోని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని విద్యార్థులు సంతోషంగా ఉన్నారని అన్నారు, గత వైసిపి పాలనలో అమ్మ ఒడి ఒక్కరికి మాత్రమే ఇచ్చే వారని ఇప్పుడు ప్రభుత్వం తల్లికి వందనం పథకం కింద ఇంట్లోఎంత మంది చదువుకునే పిల్లలుంటే అంతమందికి వారి తల్లుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగిందని, త్వరలోనే అన్నదాత సుఖీభవ మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం పథకం అమలవుతాయన్నారు, ఆర్థిక లోటు ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేస్తున్నారని, నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే బండారు శ్రావణ శ్రీ , ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ప్రజల సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్ళుగా భావించి పాలన సాగిస్తున్నారని మాసులు చంద్రమోహన్ అన్నారు.

## కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదు

### బాలికలపై అఘాయిత్యాలు పెరిగిపోయాయి

### రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు దాదా గాంధీ



**అనంతపురం జూన్ 22 నవభూమి** కూటమి ప్రభుత్వంలో మహిళలకు బాలికలకు రక్షణ లేకుండా పోయిందని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు దాదాగాంధీ విమర్శించారు. నగరంలోని వైసిపి, కాంగ్రెస్, సిపిఐ , సిపిఎం పార్టీ ల ఆధ్వర్యంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై నిరసన కార్యక్రమం చేపట్టారు. జెడ్పి కార్యాలయం ఎదురుగా ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి విపక్ష నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాదాగాంధీ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలం ఏడు గుర్రాలపల్లి గ్రామంలో 9 తరగతి చదువుతున్న విద్యార్థినిపై ఆ గ్రామంలోని 14 మంది వ్యక్తులు అఘాయిత్యానికి పాల్పడడం జరిగిందని అలాంటి వారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని దోషులకు కఠిన శిక్షలు వేయాలన్నారు. ఒక దళిత విద్యార్థినిపై 14 మంది వ్యక్తులు అఘాయిత్యానికి పాల్పడితే కూటమి ప్రభుత్వ నేతలు వారి కుటుంబాలను ఇప్పటివరకు పరామర్శించలేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ విద్యార్థి ని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధితురాలికి కోటి రూపాయలు ప్రభుత్వం ఆర్థిక సాయం చేయడంతోపాటు పుట్టబోయే బిడ్డ ను దత్తత తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసిన ఎం పి అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం జూన్ 21 నవభూమి** రాజమహేంద్రవరంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ నివారి కార్యాలయంలో ఎం పి అంబికా లక్ష్మీనారాయణమర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లాలోని చారిత్రాత్మక గుత్తి కోటను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని కోరుతూ మంత్రి కి వినతిపత్రం అందజేశారు. గుత్తి కోటకు వైభవోపేతమైన చరిత్ర ఉంది. ఇది కేవలం ఆ ప్రాంతపు గర్వకారణమే కాకుండా, రాష్ట్ర పర్యాటక రంగాన్ని మరింత ఎదుగుదలకు నడిపించే ఒక గొప్ప సంపద అని మంత్రికి ఎంపీ వివరించారు. ఈ అభ్యర్థనపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, త్వరలో గుత్తి కోటను స్వయంగా సందర్శించి, పీపీపీ మోడల్ (ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం), కేంద్ర లేదా రాష్ట్ర పర్యాటక శాఖల సహకారంతో ఈ కోటను అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాయలసీమ చరిత్రను భావితరాలకు పరిచయం చేసే ఈ ప్రయత్నానికి మద్దతుగా, మంత్రి కందుల దుర్గేష్ చూపిన స్పందనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ మేరకు పర్యాటక శాఖకు సహకారం అందించేందుకు నా పూర్తి స్థాయి సహకారం అందిస్తానని తెలియజేయడం జరిగింది.



# జగన్ కారు కింద నలిగిన మానవత్వం

**గుంటూరు-నవభూమి:** మనం ప్రయాణిస్తున్న కారు కింద పొరపాటున కుక్క, కోతిలాంటి జంతువు పడినా విలవిల్లాడిపోతాం! ప్రమాదవశాత్తూ వాహనం మనిషిని తాకితే మరింత అప్రమత్తమవుతాం. తక్షణం స్పందించి అంబులెన్స్‌కు ఫోన్ చేయడమో, అంత సమయంలేకపోతే అదే కారులో ఆస్పత్రికి తీసుకెళ్లడమో చేస్తాం. ఇది కారు డ్రైవర్‌దే కాదు, అందులో ప్రయాణిస్తున్న వారి మానవీయ, నైతిక, చట్టపరమైన బాధ్యత! కానీ వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, ఆయన సైన్యానికీ ఇవేవీ పట్టలేదు. తాను ప్రయాణిస్తున్న కారుకింద ఒక మనిషి పడి నలిగిపోయినా ఆయన పట్టించుకోలేదు. కారు నడుపుతున్న డ్రైవరుకు చీమ కుట్టినట్లయినా అనిపించలేదు. అదే కారులో ప్రయాణిస్తున్న 'ప్రముఖులకు' ఆ ప్రాణం విలువ తెలియలేదు. జన సమీకరణ వద్దూవద్దూ అని పోలీసులు చెప్పినా వినకుండా,,, సత్తెనపల్లి నియోజకవర్గంలో ఈనెల 18న జగన్ చేసిన బల ప్రదర్శనకు రెండు ప్రాణాలు బలైపోయిన సంగతి తెలిసిందే. ఇందులో... సింగయ్య అనే వృద్ధుడి ఊపిరి జగన్ ప్రయాణిస్తున్న కారు కిందే పడి ఆగిపోయింది. ఆయన ఆర్తనాదాలు 'రప్పా రప్పా' ఉన్మాద నినాదాల హోరులో కలిసిపోయాయి. జగన్‌తోపాటు కారులో ఉన్న వారెవరూ ఆ వృద్ధుడి ప్రాణాలకు విలువ ఇవ్వలేదు. 'పడిపోయాడు... పడిపోయాడు' అంటూ కారు చుట్టూఉన్న కొందరు ఆందోళనకు గురైనా, 'జరగరానిది ఏదో జరిగింది' అని తెలియకపోయే అవకాశమే లేదు. అయినా... కారులోపల ఉన్నవారూ స్పందించలేదు. టైరుకు అడ్డంపడిన కర్రముక్కనో, రాయినో తీసేసినట్లుగా సింగయ్యను కార్యకర్తలు పక్కకు లాగేశారు. ఆ తర్వాత... జగన్ వాహనం ముందుకు వెళ్లిపోయింది.సింగయ్య ప్రాణం గాలిలో కలిసిపోయింది. 'జగన్ కాన్వాయ్‌లోని ఏదో కారు సింగయ్యను గుద్దింది' అని పోలీసులు తొలుత భావించారు. కానీ... అది స్వయంగా జగన్ ఎక్కిన కారే అని వీడియోలతో సహా నేడు బయటపడింది. జరిగింది ప్రమాదమే కావొచ్చు! కానీ... దీనిపై జగన్, ఆయన నేతాగణం స్పందనారాహిత్యమే విస్తుగొలుపుతోంది.

## మంచి నీరు ప్రధాన పైపులైను పనులను పరిశీలించిన మునిసిపల్ కమీషనర్





**బాపట్ల - నవభూమి :** బాపట్ల పట్టణం పరిధిలోని జి.బి.సి. రోడ్డు భీముని గుంట వాగు దగ్గర ప్రదాన పైపు లైను ఇంటర్ కనెక్షన్ పనులను సాయంత్రం మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు త్రాగు నీటి సరఫరాలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీ లైన విద్యా నగర్,శ్రీనివాస నగర్, పటేల్ నగర్, కారుమూరి హనుమంతరావు కాలనీ, పాడిసన్ పేట కాలనీ లకు సోమవారం నుండి స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం 14వ వార్డు వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద భీమునిగుంట వాగు నందు తొలగించిన పూడిక తీత పనుల పురోగతిని పరిశీలించారు. అనంతరం మూర్తి నగర్ వద్ద గల పురపాలక సంఘ త్రాగునీటి చెరువును పరిశీలించారు. అక్కడ ఉన్న ఇంజనీరింగ్ సిబ్బందితో ప్రస్తుత నీటి నిల్వ , సరఫరా గురించి మాట్లాడారు . చెరువు నందు ప్రస్తుత నీటిమట్టం 17.5 అడుగులుగా ఉందని సరఫరా విషయమై ఇబ్బందులు లేవని సిబ్బంది ఆయనకు తెలిపారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక


### జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి



**బాపట్ల - నవభూమి :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం కలెక్టరేట్ లో జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదివారం ఒక ప్రకటనలో తెలియ జేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో , రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాల్లో , తహసీల్దార్ కార్యాలయాల్లో అర్జీలను ఇవ్వవచ్చు నని ఆయన తెలియ జేశారు. అర్జీదారులు మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసు కోవచ్చని ఆయన తెలియజేశారు. అలాగే వారి అర్జీల నమోదు నమోదు చేసిన అర్జీల యొక్క స్థితికి సంబంధించి సమాచారం తెలుసు కోవడానికి1100 నేరుగా కాల్ చేయవచ్చునని ఆయన తెలియజేశారు.

## యువత పోరుకు తరలిరండి


### జిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య



**బాపట్ల - నవభూమి :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు యువత పోరుకు నియోజకవర్గంలోని యువత భారీ ఎత్తున తరలిరావాలని జిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు మెరుగు నాగార్జున,బాపట్ల వైసిపి కన్వీనర్ కోన రఘుపతి ఆదేశాలు మేరకు సోమవారం ఉదయం 10గంటలకు బాపట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రథం బజార్ వద్ద నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించటం జరుగుతుందన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్‌కూ వినతి పత్రం అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమాని బాపట్ల నియోజకవర్గంలోని యువకులు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు,కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ఎమ్మెల్యే మాలకొండయ్యకి ఎమ్మెల్యే వేగేశన జన్మదిన శుభాకాంక్షలు

**బాపట్ల - నవభూమి :** చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్యకి,వారి కుమారుడు మద్దులూరి అమర్నాథ్ ఇద్దరి జన్మదినాన్ని పురస్కరించుకుని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



### ఆర్డీటీకి అండగా నిలుదాం

# ర్యాలీలో కదం తొక్కిన క్రికెటర్లు

- ఆర్డీటీకి అండగా నిలుదాం క్రికెటర్ల భారీ ర్యాలీ అనంతలో కేంద్రం వెంటనే ఎఫ్.సి.ఆర్.ఏ పునరుద్ధరణ చేయాలి
- ఆర్డీటీ అండగా పోరాటం మరింత ఉధృతం చేస్తాం







**అనంతపురం జూన్ 22: నవభూమి బ్యూరో** అనంతపురం జిల్లా అనంతపురం పట్టణంలో అనంతపురం జిల్లా క్రికెటర్ల ఆధ్వర్యంలో గత 55 సంవత్సరాలుగా అనంతపురం జిల్లాలో విశిష్ట సేవలు అందించిన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆర్డిటికీ మద్దతుగా పెద్ద ఎత్తున భారీ ర్యాలీని నిర్వహించారు జిల్లా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అనంతపురం జిల్లాలోని సీనియర్ క్రికెటర్లు ఆర్డిటి కోసం కదం తొక్కారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి యువ క్రికెటర్లు అసోసియేషన్ సభ్యులు మాజీ రంజీ క్రీడాకారులు ప్రస్తుత రంజీ క్రీడాకారులు మహిళా క్రికెటర్లు పెద్ద ఎత్తున పాల్గొని సేవ్ ఆర్డిటి అంటూ నినాదాలు చేస్తూ అనంతపురం నగరాన్ని హోరెత్తించారు జిల్లా క్రికెటర్ల ర్యాలీ అనంతపురం నగరంలోని టవర్ క్లాక్ దగ్గర ప్రారంభమై కలెక్టర్ ఆఫీస్ దగ్గర ఉన్న విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వద్ద సభ అనంతరం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రికెటర్ల సభలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఆర్డిటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆర్డిటికీ అన్ని విధాలుగా క్రికెటర్లందరు తోడుగా ఉంటామని వారి సేవలు జిల్లాలో కొనసాగాలని డిమాండ్ చేశారు మాజీ అధ్యక్షులు పగడాల మల్లికార్జున మాట్లాడుతూ జిల్లాలో గత 50 సంవత్సరాలు పైగా ఆర్డిటి అన్ని వర్గాల ప్రజలకు సేవ చేసిందని ఇప్పుడు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆర్డిటికీ అండగా ఉంటూ జిల్లాలో ఆర్డీటీ కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సభాధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ కేంద్రం వెంటనే ఆర్డీటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ పునరుద్ధరణ చేయాలని ఆర్డీటీకి అండగా నిలుదాం ర్యాలీను విజయవంతం చేసినందుకు మచ్చా రామలింగారెడ్డి సభాధ్యక్షులు ధన్యవాదాలు తెలిపారు రాబోవు రోజుల్లో మరిన్ని ర్యాలీలు సీనియర్ క్రికెటర్లు నిర్వహిస్తారని ఆర్డిటి జిల్లాలో పని చేసేంతవరకు మా క్రికెటర్లు పోరాటం కొనసాగుతుందని జిల్లాలోని సీనియర్ క్రికెటర్లు అందరూ సహకరించాలని మచ్చా కోరారు ఐపీఎల్ క్రీడాకారుడు విజయకుమార్ మాట్లాడుతూ ఆర్డిటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో కోగటం విజయభాస్కర్ రెడ్డి డిప్యూటీ మేయర్, భీమలింగారెడ్డి, నార్పల సత్యనారాయణ రెడ్డి, షాబుద్దీన్, ప్రసాద్ రెడ్డి, రంజి క్రికెటర్లు సురేష్ లు మాట్లాడారు కార్యక్రమంలో సీనియర్ క్రికెటర్లు మాజీ సెక్రటరీ శ్రీనివాసులు, కమలాకర్ నాయుడు, సీతారామారావు రవీంద్రనాథ్ చంద్రమోహన్ రెడ్డి మాజీ రంజీ క్రికెటర్లు ఫయాజ్, షాషావలి, మురళి, సర్దార్, సాగర్, విజయ్ రాజు, దాదా కలందర్, సాదిక్ తదితర క్రికెటర్లు పాల్గొన్నారు.ర్యాలీ కి ముందు ప్రస్తుతం సీనియర్ ఆడుతున్న రంజి క్రికెటర్లు వినయ్ కుమార్, మచ్చా దత్త రెడ్డి, వీరారెడ్డి దీపక్ ర్యాలీ ముందు భాగంలో ఉంటూ ఫాదర్ ఫెర్రర్ విగ్రహం వరకు పాల్గొని యువ క్రికెటర్లకు స్ఫూర్తినింపారు ఆర్డీటీకి అండగా నిలుదాం ర్యాలీ ఆదివారం ఉదయం క్లాక్ టవర్ దగ్గర గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీని ప్రారంభించారు ఈ ర్యాలీ టవర్ క్లాక్ నుంచి ప్రారంభమైంది సప్తగిరి సర్కిల్, ఐరన్ బ్రిడ్జి, సంగమేష్ సర్కిల్ కలెక్టర్ కార్యాలయం మీదుగా కలెక్టర్ కార్యాలయం విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వరకు కొనసాగింది జిల్లా కార్యదర్శి భీమలింగారెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రికెటర్లతో ఆర్డీటీకి అండగా నిలుదాం ర్యాలీని నిర్వహించి ఆర్డీటీకి అండగా జిల్లాలోని క్రికెటర్లు నిల్వడం గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి బాబాదాదు మస్తాన్ శర్మస్ వాలి, నరేష్ మహిళా క్రికెటర్లు, రాధిక, లత, గౌసియా, ధనలక్ష్మి, మంజుల క్రికెట్ కోచ్ లు తదితరులు పాల్గొన్నారు

### అన్ని వర్గాల ప్రజలు యోగాను,జీవనశైలిలో

# అంతర్భాగం చేసుకోవాలి

- జిల్లాలో యోగ ప్రక్రియ విజయవంతం:ఎంపీ హరీష్ మాధుర్

**అమలాపురం. జూన్22( నవభూమి ప్రతినిధి)** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకల్లో భాగంగా. అంబేద్కర్ కోనసీమ జిల్లా లో శనివారం అమలాపురం కిమ్స్ కళాశాల నందు జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కామన్ ప్రోటోకాల్ యోగాసనాలు కార్యక్రమంలో అమలాపురం . ఎంపీ హరీష్ మాధుర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు జీవనశైలిలో యోగాను అంతర్భాగంచేసుకోవాలని అన్నారు మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్వాసపై ధ్యాసతో సుసంపన్న ఆరోగ్యాన్ని బాటల వేసే యోగ ఔనిత్యాన్ని ప్రతి కుటుంబంలోనూ ప్రతి ఒక్కరికి చేరవేసే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నెల రోజులు పాటు యోగాంధ్ర కార్యక్రమాలను చేపట్టారన్నారు మానవాళికి మానసిక శరీరక సౌభాగ్యాన్ని ప్రసాదించే శక్తివంతమైన దివ్య ఔషధం యోగా అన్నారు రోజువారి జీవనసరిలో రైతులు కార్మికులు ఉపాధి హామీ శ్రామికులు సీనియర్ సిటిజన్స్ ఇలా సమాజంలోని ప్రతి వర్గానికి యోగాను ఈ థీమ్ యోగాన నిర్వహించినట్లు ఆయన తెలిపారు. వాడపల్లి .ద్రాక్షారామం. అంతర్వేది దేవాలయలలో అంతర్వేది బీచ్ ప్రాంతాలలో యోగా విశిష్టతను వివరించి యోగ ప్రయోజనాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం జరిగిందని అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఈరోజు వర్షం పడి ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికీ జిల్లా అధికారులు ప్రజలు ఐదువేల మందితో పాల్గొని యోగాసనాలు వేస్తూ ఈ ప్రక్రియను విజయవంతం చేయటంతో ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు . అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లా డుతూ భారతీయ వారసత్వ సంపద అయిన యోగాను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆయుష్ విభాగం ద్వారా నెలరోజులపాటు చైతన్య కార్యక్రమాలు ప్రజలు ఆచరించేలా వివిధ రకాలుగా నిర్వహించిందన్నారు యోగాభ్యసనతో శారీరక, మానసిక ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించడం తో పాటు అభ్యసన వేయించడం జరిగిం దన్నారు. నిపుణులు రూపొం దించిన 45 నిమిషాల నిడివి తో ఉన్న కామన్ యోగా ప్రోటోకాల్ ఆధారంగా యోగాసనాలునేర్పించడం జరిగిందన్నారు యోగాను ప్రతి వర్గానికి చేరువచేయ డంలో సమష్టి భాగస్వామ్యం తో అందరం కలిసి యో గాంధ్రను విజయవంతం చేశారన్నారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషా%శీ%తి మాట్లాడుతూ యోగా డేను ఒక్క రోజుకే పరిమితం చేయకుండా యో గా గొప్పతనాన్ని ప్రజలందరికీ వివరించి అన్ని వర్గాల ప్రజలు జీవితంలో యోగా అంతర్భా గం చేసుకోవాలన్నారు. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించే దిశగా ఈ ఏడాది ఏపీలో యోగా డే ను నిర్వహించాలన్న ప్రధాని ఆకాంక్షల మేరకు విశాఖపట్నం ఆర్కే బీచ్ లో ఐదు లక్షల మందితో కార్యక్ర మాన్ని నిర్వహించుకోవడం జరిగిందన్నారు. యోగా ను ప్రతి ఒక్కరూ జీవనశైలిలో భాగం చేసుకోవాలని శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరో గ్యాన్ని మెరుగుపరు చుకునేలా జూన్ 21 తర్వాత 9వ తరగతి చదువుతున్న పిల్లలకి పాఠ్యాంశాల్లో యోగాను అంతర్భాగం చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. యోగా ద్వారా మానసిక, శారీరక ఆనందం కలుగు తుందన్నారు. ఆరోగ్యంగా జీవించడంలో కంటే మించిన సంపద లేదన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాల న్నారు. సాంస్కృతిక వారస త్వ సంపద అయిన యోగ సాధనను ప్రపంచానికి చాటి చెప్పడంలో గౌరవ ప్రధాని సఫలీకృతులు అయ్యార న్నారు శరీరం లో ఉన్న అన్ని వ్యవ స్థలకు నూతన ఉత్తేజా న్ని ఇచ్చే శక్తి యోగాసనాలకు ఉందని ఒత్తిడి లేని జీవితంలో అడుగుపెట్ట నివ్వకుండా యో గాసనాలు రక్షణ కవచల్లాగా పనిచేస్తాయన్నారు. తొలుత యోగాసనాలు వేయించి యోగ సంకల్ప ప్రతిజ్ఞ చేయిం చారు. యోగా మాస ఉత్స వాలు దిగ్విజయంగా జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ధన్యవాదాలు తెలి పారు ముందుగాయోగ గురువు లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైతన్య వైద్య కళాశాల ఫౌండర్ చైతన్య రాజు, మెట్ల రమణబాబు డిఆర్ఓ రాజకుమారి ఏవో కాశీ విశ్వేశ్వరరావు, డి ఎం అండ్ హెచ్ ఓ దుర్గారావు ద్వారా డీఈవో సలీం భాష, డ్వామా పిడి మధుసూదన్, యోగ మాస్టర్ వెంకటేశ్వరరావు ఆయుష్ వైద్య అధికారిని డాక్టర్ విజయ్ కుమారి జిల్లాస్థాయి అధికారులు మెడికల్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.







## వివాహ వేడుకలలో తాండ్ర సాంబశివరావు





**బాపట్ల - నవభూమి :** ఛందోల్ మాజీ సైనికుల అసోసియేషన్ అధ్యక్షులు షేక్ దావూద్ కుమారుని వివాహ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ఆదివారం పొన్నూరు మువ్వా గార్డెన్స్ లో అంగరంగ వైభోగంగా జరిగిన చందోల్ మాజీ సైనికుల అసోసియేషన్ అధ్యక్షులు షేక్ దావూద్ కుమారుడు షేక్ షాహిద్ భాషా , పర్వీన్ సుల్తానా ల వివాహ వేడుకలలో మాజీ సైనికుల ప్రతినిధులతో కలిసి పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ జేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు.వివాహ వేడుకలలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, నిజాంపట్నం అసోసియేషన్ అధ్యక్షులు షేక్ సుల్తాన్ మెహబూబ్, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ గౌస్, చెరుకుపల్లి అసోసియేషన్ అధ్యక్షులు టీ సుబ్బారావు, బాపట్ల జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు ముహమ్మద్ ఆయుబ్, బాపట్ల జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాలా సాంబశివ రెడ్డి, ఏపీ ఆర్ ఎం ఎస్ ఎస్ ఎస్ రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు ఎస్ ఎం సుభాని, డి వెంకటేశ్వర్లు, రుక్మధరరావు మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాలకొండయ్యకి సలగల రాజశేఖర్ బాబు జన్మదిన శుభాకాంక్షలు



**బాపట్ల - నవభూమి :** చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్యకి,వారి కుమారుడు మద్దులూరి అమర్నాథ్ ఇద్దరి జన్మదినాన్ని పురస్కరించుకుని బాపట్ల పార్లమెంట్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర బాబు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కృష్ణంపాలెంలో బీజేపీ స్ట్రీట్ కార్నర్ సమావేశం



**మాడుగుల జూన్ 23 నవభూమి** మండలం లోని కృష్ణంపాలెం గ్రామం లో శనివారం రాత్రి వియ్యపు జగన్ మోహన్ ఆధ్వర్యం లో బీజేపీ స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పుట్టా గంగయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ 11 ఏళ్ల సుపరిపాలన గురించి,ప్రధాని మోడీ అందిస్తున్న వివిధ రకాల పథకాలు గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు మెలిపాక స్వామి , కో కన్వీనర్ ఈశ్వర్ ప్రసాద్ , లీగల్ కన్వీనర్ శ్రీనాథు ప్రసాద్ , పుట్టా నాగేంద్ర గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా జల్లి ప్రభాకర్



**నెల్లూరు,జూన్ 22, (నవభూమి)::** నెల్లూరు బార్ అసోసియేషన్ ఎన్నికలు హోరాహోరీగా జరిగాయి. ఈ ఎన్నికల్లో నెల్లూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పి అయ్యప్ప రెడ్డి,ఉపాధ్యక్షులుగా జల్లి ప్రభాకర్ ఎన్నికైనారు.వీరితోపాటు మరి కొంతమంది ఎన్నికైనారు.ఈ సందర్భంగా నెల్లూరు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా జల్లి ప్రభాకర్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి న్యాయవాదిగా విధులు నిర్వహిస్తూ... పలు సమస్యలపై తన వంతు కృషి చేసి.. సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు.అలాగే ఇటీవల జరిగిన నెల్లూరు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఓటువేసి తనను ఉపాధ్యక్షులుగా ఎనుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.నెల్లూరు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో నూతనగా అధ్యక్షులు అయ్యప్ప రెడ్డి,ఎన్నికైన సభ్యులతో కలిసి నెల్లూరు బార్ అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

నవభూమి
www.navabhoomi.in
7 విజయవాడ
సోమవారం
23 , జూన్,2025

## యోగా సాధనతో ప్రయోజనం

**కల్లూరు, -నవభూమి:-** నిత్యం యోగా సాధనతో ప్రయో జనం ఉంటుందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. శని వారం అంతరాజతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్నటే కూరు ఐబిటీ అకాడమి జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్ర మానికి ఎమ్మెల్యే ముఖ్యఅతి?థిగా హాజరయ్యారు. సెట్కూరు ముఖ్య కార్య నిర్వహణ అధికారి వేణుగోపాల్, కర్నూలు జిల్లా కో-ఆర్డినేటర్ శ్రీదేవి, ఎం పీడీవో జి.నాగశేషాచలరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ స్ఫూర్తితో యోగా వేడుకలను ఘ నంగా జరుపుకుంటున్నారని తెలిపారు. విద్యార్థులతో కలిసి యోగాస నాలు వేశారు. ఏపీఏడబ్ల్యూ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ఆయుష్ డాక్టర్ రజాక్, చిన్నటేకూరు సెక్రటరి గోవింద్, సర్పంచు టి.లక్ష్మన్న రామాంజనేయులు, బజారి పాల్గొన్నారు.యోగాతో సంపూర్ణ ఆరోగ్యం: ఎమ్మెల్యే దస్తగిరి కర్నూలు రూరల్: యోగాతో సంపూర్ణ ఆరోగ్యమని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం కర్నూలు మండలం పసుపుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యా యులు ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొని అందరి తోపాటు యోగాసనాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు యోగాసనాలకు కొంత సమయం కేటాయించాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉందన్నారు.



## మూడు పరీక్షల్లో విజయం సాధించిన వీనస్ కోచింగ్ విద్యార్థి



**మాడుగుల జూన్ 23 నవభూమి** మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక ఎంపీపీ స్కూల్లో 4వ తరగతి చదువుతున్న కోసూరు మధురామ్ శ్రీకర్ మూడు ప్రవేశ పరీక్షల్లో విజయం సాధించినట్లు ఇన్స్టిట్యూట్ కరస్పాండెంట్ తాళ్లపురెడ్డి నాగ చంద్ర ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో జరిగిన ఎం జె పి ఏ పి , ఏపీ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల , ఏపీ రెసిడెన్షియల్ పాఠశాల ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే చర్యలు : సీఐ



**రాయచోటి-నవభూమి:-** ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని తప్పవని రాయచోటి అర్బన సీఐ వెంకటచలపతి ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. శుక్రవారం ఆయన రాయచోటి అర్బన పోలీసు స్టేషన్లో ఆటో డ్రైవర్లు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆ టో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని, వాహనాల రికార్డులను, లైసెన్సులను తప్పనిసరిగా కలి గి ఉండాలని సూచించారు. వాహనానికి సం బంధించిన అన్ని రికార్డులను కలిగి ఉండాలని, ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తిస్తూ ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వాహనదారులకు, పాదచారులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా నడుచుకోవాలన్నారు. ఎవరైనా ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే అ టువంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అర్బన సీఐ ఆటో డ్రైవర్లను హెచ్చరించారు.

## యోగా సందడి



**పాడేరు, -నవభూమి:-** జిల్లా వ్యాప్తంగా శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా యంత్రాంగం విశాఖపట్నంలో యోగాంధ్ర కార్యక్రమంలో ఉన్నప్పటికీ జిల్లా, డివిజన్, మండల, పంచాయతీ స్థాయిల్లో ఉన్న అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో 22 మండలాల్లోని 2,893 ప్రదేశాల్లో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో 1,84,530 మంది యోగాసనాలు వేశారు. పాడేరు కలెక్టరేట్‌లో డీఆర్వో కె.పద్మలత, ఐటీడీఏ కార్యాలయంలో ఏపీవో ఎం.వెంకటేశ్వరరావు, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో, పలు ప్రభుత్వ కార్యాలయాల్లో యోగాసనాలు వేశారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో దుంబ్రిగుడ మండలం అరకు పైనరీలో అధికారులు, సిబ్బంది యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చింతపల్లి, అరకులోయ సబ్‌డివిజనల్ కేంద్రాలతో పాటు, మండల, పంచాయతీ స్థాయిల్లోనూ ప్రజలు యోగా దినోత్సవాన్ని నిర్వహించారు.

## గిరి విద్యార్థుల ఆనందోత్సాహం



**పాడేరు- -నవభూమి:-** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల ఆనందానికి అవధుల్లేవు. విశాఖపట్నంలో శుక్రవారం సాయంత్రం 25 వేల మంది గిరిజన విద్యార్థులతో నిర్వహించిన 108 సూర్యనమస్కారాల ప్రదర్శన గిన్నిస్ బుక్ రికార్డులో నమోదు కావడంతో వారి ఖ్యాతి ఇనుమడించింది. ఈ ఏడాది ఏప్రిల్ 7న అరకులోయలో 21 వేల మంది గిరిజన విద్యార్థులతో నిర్వహించిన 108 సూర్యనమస్కారాల ప్రదర్శన ప్రపంచ రికార్డుగా నమోదైన విషయం తెలిసిందే. తాజాగా వారు సూర్యనమస్కారాలతో గిన్నిస్‌బుక్ రికార్డు సాధించడంపై ప్రధాన మోదీ, సీఎం చంద్రబాబునాయుడు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఆనందం వ్యక్తం చేసి, గిరిజన విద్యార్థులను అభినందించారు. ఈ ఘనత సాధించడం వెనుక గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎల్.రజని కృషి ఎంతో ఉందని అధికారులు అంటున్నారు. ఆమెను కలెక్టర్ దినేశ్‌కుమార్, ఇతర అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

## గురుకుల పాఠశాలలో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**గోపాలపట్నం, -నవభూమి:-** ఇక్కడి మేహాద్రిగెడ్డ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 6, 7, 8, 9 తరగతుల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ ఎ.మృదుల ప్రియదర్శిని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 24వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా పాఠశాలలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు 25న అనకాపల్లి జిల్లా తాళ్లపాలెంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో రాత పరీక్షలు నిర్వహిస్తారు. 6, 7 తరగతులకు దర ఖాస్తు చేసుకున్నవారికి ఆరోజు ఉదయం 10 గంటలకు, 8, 9 తరగతుల వారికి మధ్యాహ్నం 2 గంటలకు రాత పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

### ఏడాది కాల పరిపాలనలో విఫలమైన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

# రాజీనామా చేయాలి

### బిఎస్పి జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుదే రాజారావు



**బాపట్ల - నవభూమి :** ఏడాది కాలానికే పరిపాలనలో విఫలమైన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ వెంటనే రాజీనామా చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుదే రాజారావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బాపట్ల మండలంలోని మరుప్రోలువారిపాలెం గ్రామం నుంచి సుమారుగా 5 కిలోమీటర్ల మేర రోడ్డును మంచిగా ఉండగా రోడ్డుని పగలగొట్టి నాలుగు నెలలు గడుస్తున్న నేటి వరకు రోడ్డు మరమ్మతులు లేవన్నారు.పాండురంగపురం దానవాయిపేట మత్స్యకారులు వారి జీవన వృత్తిపై ఆటంకం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోకుండా మత్స్యకారులు అండగా ఉండకుండా పూర్తిగా విఫలమయ్యారని ఆరోపణ చేశారు.ఎమ్మెల్యే అయ్యి ఏడాది కాలంలోనే చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న దళితులపై వారి నోటి దగ్గర అన్నం తీస్తూ వారు చేసుకున్న ఉద్యోగంపై కక్ష కట్టి ఉద్యోగం తీసివేశారని తీవ్రంగా ఖండించారు. బాపట్ల మున్సిపాలిటీకి త్రాగునీటి కోసం మంచినీటి చెరువు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం చేశారన్నారు.జిల్లా ప్రధాన కేంద్రంగా ఉన్న సంపద లాంటి మెడికల్ కాలేజీ పై దృష్టి సాధించకుండా నిరుద్యోగులకు పేదవాళ్లకు ఉద్యోగం వైద్యం అందే మెడికల్ కాలేజీపై దృష్టి సాధించకుండా మెడికల్ కాలేజ్ నిర్వీర్యం చేసే ప్రయత్నంలో ఉండటం చాలా దురదృష్టకరమన్నారు.మద్యం పాలసీ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన తీరులో ఇప్పుడు నియోజవర్గంలో మారుమూల గ్రామంలోకి వెళ్లిన ప్రతి వాడలో ప్రతి వీధిలో బెల్ట్ షాపులు కుప్పలు తెప్పలుగా ఉంటే మీరు పట్టించుకోకుండా ఉండి ఆడపడుచుల పుస్తెలు తెంపడానికి కంకణం కట్టుకున్నారన్నారు.బాపట్ల పట్టణంలో రోజురోజుకీ ట్రాఫిక్ సమస్యలు పెరుగుతు ఉంటే ఒక ట్రాపిక్ సబ్ ఇన్స్పెక్టర్ లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందని ఆరోపణ చేశారు.బాపట్ల నియోజవర్గంలరో రియల్ ఎస్టేట్ వ్యాపారుల పేర్లతో సహా పేపర్లో వేయించి రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని నిర్వీర్యం చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులను రోడ్డు పాలు చేశారన్నారు.సి.ఆర్.జెడ్ సముద్రం పరిధిలో ఉన్న భూమిని ఆక్రమించుకుంటున్న కార్పొరేట్ సంస్థలకు భూ బకాసురులకు అండగా ఉండి పేదలకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపణ చేశారు.నారా చంద్రబాబు నాయుడు కళాక్షేత్రానికి వచ్చే ఆదాయాన్ని మున్సిపాలిటీకి చెందే విధంగా చూడాలంటే ఏవైతే ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయో వాటిని ఖాళీ చేయించి ఆ కళాక్షేత్రాన్ని లీజుకి ఇచ్చి వచ్చే ఆదాయాన్ని మున్సిపాలిటీకి చెందే విధంగా మీరు చర్యలు తీసుకోలేకపోయారన్నారు.ఉచిత ఇసుక పాలసీని నిర్వీర్యం చేసి అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్న కూడా చర్యలు తీసుకోకుండా ఆ అక్రమంగా ఇసుక తరలించే విషయంలో పార్టీ నాయకులను కట్టడి చేయలేకపోయారన్నారు.ఇకన్కైనా నియోజకవర్గ అభివృద్ధి కొరకు దృష్టి పెట్టాలని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని బహుజన సమాజ్ పార్టీ తరపున కోరారు.

# సంక్షోభంలో సంక్షేమ హాస్టళ్లు



**నంద్యాల -నవభూమి:-** వైసీపీ ప్రభుత్వం బిల్లుల చెల్లించక విద్యాసంస్థల్లో ప్రారంభించిన భవ నాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులు చేయకపోవడం జిల్లాలో కళాశాలల భవనాలు, హాస్టళ్ల నిర్మాణం ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. రాష్ట్ర విద్యా సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన భవనాల పరిస్థితి నేడు దారుణంగా ఉన్నాయి. 2021 చేపట్టిన హాస్టల్ భవనం నేటికీ కూడా విద్యార్థులకు అందుబా టులోకి రాకపోవడం దారుణం.నంద్యాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో...నంద్యాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏపీఎస్‌డబ్ల్యూ ఐడీసీ ఆధ్వర్యంలో 9.25 కోట్ల నిధులతో అడ్మినిస్ట్రేటివ్ బిల్డిం గ్, హాస్టల్ భవనాల నిర్మించారు. 2021లో పనులు ప్రారం భించగా రూ.కోటితో హాస్టల్ సముదాయ భవన నిర్మాణాన్ని చేపట్టారు. కాంట్రాక్టర్ 80శాతం మేర పనులు రూ.70లక్షల పనిని పూర్తిచేసినప్పటికీ వైసీపీ ప్రభుత్వం రూ.40లక్షలు మాత్రమే నిధులు మంజూరుచేసింది. కాంట్రాక్టర్ పనులు నిలిపివేశాడు. మరో రూ.30లక్షలు మంజూరు చేసింటే 80 శాతం మేర పూర్తయిన బిల్డింగ్ 2022లోనే విద్యార్థులకు అం దుబాటులోకి వచ్చేది. వైసీపీ ప్రభుత్వం దానిపై దృష్టిసారిం చలేదు. నేడు ఆ బిల్డింగ్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. హాస్టల్ భవనానికి సమీపంలోనే రూ.8.25 కోట్లతో నిర్మాణం చేపట్టిన అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ స్లాబ్ లెవల్‌తోనే నిలి చిపోయింది. రూ.2కోట్ల మేర పనిచేసిన కాంట్రాక్టర్‌కు రూ.1.09కోట్లు మాత్రమే మంజూరు చేసి మిగిలిన రూ.80 లక్షల బిల్లు చెల్లించలేదు. కాంట్రాక్టర్ ఆ పనిని స్లాబ్‌లెవల్‌తో నే నిలిపివేసి న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు.సాంఘిక సంక్షేమశాఖలో ఆగిపోయిన 10 భవనాలు నంద్యాల జిల్లాలోని డోన్, నందికొట్కూరు, నంద్యాల, ఆళ్లగ డ్డ పట్టణాల్లో నిర్మించిన ఏపీఎంఐడీసీ ఆధ్వర్యంలో పదేళ్ల క్రితం నిర్మించిన సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లు, కళాశాలల భవనాల మేజర్, మైనర్ మరమ్మతులకు రూ.305.8లక్షల నిధులు మం జూరు చేశారు. డోన్‌లో బాలుర, బాలికల హాస్టళ్లు, నందికొ ట్కూర్‌లో బాలుర, బాలికల హాస్టళ్లు, నంద్యాలలో బాలుర హాస్టల్, రెండు బాలుర. రెండు బాలికల కళాశాలల్లో భవనాల మరమ్మతులు, మౌలిక సదుపాయాలు పనులు జరిగాయి. 80శాతం మేర పనులు చేపట్టి బిల్లుల మంజూరు నిలిచిపో వడంతో కాంట్రాక్టర్లు పనులు నిలిపివేశారు. ఆళ్లగడ్డలోని బా లుర హాస్టల్, డోన్‌లోని బాలికల హాస్టల్ మాత్రం వందశాతం మేర పనులు పూర్తయ్యాయి. రూ.305లక్షల పనులకు ఇటీవల కూటమి ప్రభుత్వం రూ.240లక్షల మేర బిల్లులను మంజూరు చేసింది. కాని మరో కోటిన్నర బిల్లులు పెండింగ్ ఉన్నాయి.నాలుగు దశల్లో బిల్లులు చెల్లింపు కాంట్రాక్టర్‌కు నాలుగు దశల్లో బిల్లులు చెల్లించనున్నట్లు ఇటీవల ప్రభుత్వం జీవో జారీచేసింది. ప్రభుత్వ పాలి టెక్నిక్ కళాశాలలో 80శాతం మేర పూర్తయిన హాస్టల్ భవనానికి రూ.30లక్షలు కాంట్రాక్టర్‌కు చెల్లిస్తే పూర్తవు తుందని ప్రభుత్వానికి నివేదించాం. అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ కాంట్రాక్టర్ బిల్లులు రాకపోవడంతో కోర్టుకు వెళ్లారు. ప్రభుత్వం నుంచి రివైజ్డ్ శాంక్షన్ వచ్చింది.

# ధరలేక.. కోయలేక..

**రామచంద్రాపురం, -నవభూమి:-** మునుపెన్నడూలేని విధంగా మామిడి రైతులు దిగాలు పడుతున్నారు. గిట్టుబాటు ధర లేక నష్టాలబాట పట్టారు. మండలంలో 4,500 ఎకరాల్లో తోటలున్నాయి. దాదాపు 1,500మంది రైతులు ఈ పంటపై ఆధారపడ్డారు. 30 ఏళ్ల క్రితం వరకు పైసా పెట్టుబడిలేకుండా ఏడాదికోమారు లాభాలు ఆర్జించేవారు. ఐదేళ్లుగా సాగు నిర్వహణ భారం పెరిగింది. ఎకరా సాగుకు రూ.25వేల నుంచి రూ.30వేల వరకు ఖర్చవుతోంది. ప్రస్తుతం టన్ను రూ.4వేలకు అమ్మినా పెట్టుబడి రాని పరిస్థితి. మరోపక్క కూలీలు దొరకడంలేదు. పొరుగు మండలాల నుంచి రప్పిస్తున్నారు. ఏదో బాధపడి కోయించినా రవాణా తలనొప్పిగా తయారైంది. ట్రాక్టర్‌లో రెండున్నర టన్నుల కాయలు మాత్రమే తరలించే వీలుంది. రవాణా, కూలీలు, ఇతర ఖర్చులు కలిపి రూ.11వేలు అవుతున్నాయి. వ్యయప్రయాసలకోర్చి తరలించినా జ్యూస్ ఫ్యాక్టరీ వద్ద రెండు మూడు రోజులు నిరీక్షణ తప్పడంలేదు. దీనికితోడు ట్రాక్టర్‌కు రోజు వెయిటింగ్ ఛార్జీ రూ.2వేల నుంచి రూ.3వేలు ఇవ్వాల్సి వస్తోంది. ఈలోగా కాయ పక్వానికి వచ్చి ట్రాక్టరులోనే మాగిపోతున్న పరిస్థితి దాపురిస్తోంది. ఇన్ని వెతలు పడలేక కొందరు రైతులు కాయలు కోయకుండా వదిలేస్తున్నారు. ప్రస్తుతం మండలంలో దాదాపు 3వేల ఎకరాల పంట ఇలాగే చెట్లపై ఉండిపోయింది. రామచంద్రపురానికి చెందిన బొడ్డు దొరస్వామినాయుడు తిరుచానూరు మండీలో కొంత పైకం తీసుకున్న పాపానికి రెండున్నర టన్నుల పంట తరలించారు. ఇతనికి రూ.9,994 బిల్లు వేసి, రూ.1,294 తిరిగి చెల్లించాలని చెప్పడంతో ఆయన తెల్లబోయారు. మరో రైతు పెద్దబ్బనాయుడు తన 18ఎకరాల తోటలో కాయల్ని కోయకుండా వదిలేశారు. ఏటేటా ఈ కష్టాలు భరించలేక తనతోపాటు 12మంది గంగిరెడ్డిపల్లిలో 60 లేత మామిడిచెట్లను నరికేశారని భాస్కర్‌నాయుడు అనే రైతు ఆవేదనతో చెప్పారు.మారని తీరు..రైతుల బేజారు గుజ్జు పరిశ్రమలు, ర్యాంపుల వద్ద అవస్థలు తోతాపురి మామిడికాయలు అమ్ముకోవడానికి రైతులు అగచాట్లు పడుతున్నారు. గుజ్జు పరిశ్రమల యజమానులు, సప్లయర్లు, వ్యాపారులు సిండికేటుగా ఏర్పడి చుక్కలు చూపిస్తున్నారు. గుజ్జు పరిశ్రమల వద్ద టోకెన్ల కోసం బారులు తీరుతున్నారు. ర్యాంపుల వద్ద పరిమితంగా కొనుగోలు చేస్తుండడంతో అల్లాడుతున్నారు. మండీల్లో కొందరు టన్ను తోతాపురి రూ.2వేల నుంచి 2,500కు కొనుగోలు చేస్తున్నారు. కోతకూలి, రవాణా ఖర్చులు రాకున్నా రైతులు గత్యంతరం లేక అమ్మేస్తున్నారు. ప్రభుత్వ సబ్సిడీ టన్నుకు రూ.4వేలు వస్తుందనే ఆశతో గుజ్జు పరిశ్రమలకు సరఫరా చేయడానికి రైతులు మొగ్గుచూపుతున్నారు. అక్కడ వారం పది రోజుల వరకు టోకెన్లు ఇచ్చేశామని చెబుతుండటంతో ఆందోళన చెందుతున్నారు. అన్ని రోజులు వేచి చూస్తే తోటల్లో కాయలు పనికిరావంటున్నారు. మరోవైపు టేబుల్ మామిడి రకాలకు సైతం ధరలు లేక రైతులు నిరాశ చెందుతున్నారు. నాణ్యతగల నీలం కాయలు టన్ను రూ.15వేలకు వ్యాపారులు కొంటున్నారు. అందులో పడే చిన్నసైజు కాయలు టన్ను రూ.2 వేలకు అమ్ముడుపోతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు, కలెక్టర్, ఉద్యానశాఖ అధికారులు రైతులను ఆదుకోవాలని ప్రయత్నించినా ఫలితం లేకుండా పోతోంది. గుజ్జు పరిశ్రమల యజమానులు, సప్లయర్లు, వ్యాపారుల సిండికేటు తీరు మారడంలేదు. ఇప్పటికయినా జాప్యం చేయకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టి తోతాపురి మామిడికాయలు కొనుగోలు చేసేలా చేసి ఆదుకోవాలని రైతులు విజప్తి చేస్తున్నారు.



## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**కర్నూలు -నవభూమి:-** ప్రతి రోజూ యోగా సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యమని జిల్లా ప్రధాన న్యాయాధికారి జి. కబర్ది పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టు ఆవరణలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పలువురు న్యాయాధికారులు, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులతో యోగా చేయించారు. న్యాయశాఖ సిబ్బందికి నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆయన జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరినాథ్ చౌదరి, పలువురు న్యాయాధికారులు, పాల్గొన్నారు. యోగా మాస్టర్ ముంతాజ్ బేగం న్యాయాధికారులతో, న్యాయవాదులతో యోగాసనాలు చేయించారు.

## విశాఖకు విశ్వఖ్యాతి



**విశాఖపట్నం, -నవభూమి:-** విశాఖపట్నం చరిత్రలో 'యోగాంధ్ర' ఓ సువర్ణ అధ్యాయం. మరిచిపోలేని ఘట్టం. విశాఖ నుంచి భీమిలి వరకూ సాగరతీరం శనివారం సూర్యోదయానికి ముందే జనసంద్రంగా మారిపోయింది. ఒక పద్ధతి ప్రకారం అంతా గంటసేపు యోగాసనాలు వేసి విశాఖను గిన్నిస్ రికార్డులోకి ఎక్కించారు. దాదాపు మూడు లక్షల మంది ప్రజలు తరలివచ్చి స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సాధారణంగా ఎవరైనా తెల్లవారు జామున రెండు గంటలకు లేచి ఇలాంటి కార్యక్రమాలకు వెళ్లాలంటే...ఎందుకు వచ్చిన తిప్పలు అని ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తారు. కానీ నగర ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కలిగిన పెద్దలు, పిల్లలు, విద్యార్థులు, యువత ప్రత్యేక ఆసక్తితో బీచ్‌కు స్వచ్ఛందంగా తరలివచ్చారు. కార్యక్రమం చివరి వరకు ఉండి వెళ్లారు. యోగాతో జీవనశైలి మార్చుకుంటే మెరుగైన ఫలితాలు వస్తాయనే విశ్వాసం ప్రతి ఒక్కరిలో కలిగింది. ఇది నిజంగానే ఒక ప్రజా ఉద్యమంలా అందరికీ చేరువైంది. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, పోలీసులు అందరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గిరిజన విద్యార్థులు తమ వంతు సహకారం అందించారు.ప్రజా సహకారంతోనే విజయవంతం మంచి కార్యక్రమంలో ఇదో ముందడుగు యోగా రికార్డుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హర్షం వేడుకల అనంతరం కలెక్టరేట్‌లో మంత్రులు, అధికారులతో సమీక్ష మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు, అధికారులకు ప్రశంసలు లక్షలాది మందితో యోగా నిర్వహించి ప్రపంచ రికార్డు సాధించడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హర్షం వ్యక్తంచేశారు. శనివారం ఉదయం యోగా వేడుకల అనంతరం కలెక్టరేట్‌లో మంత్రులు, అధికారులతో సీఎం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశ మందిరంలోకి ఆయన రాగానే మంత్రులు, అధికారులు కరతాళధ్వనులతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన వివిధ అంశాలపై మాట్లాడుతూ వేడుకలను విజయవంతంగా నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. విశాఖతోపాటు రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో జరిగిన యోగా వేడుకలపై సమావేశంలో చర్చించారు. ప్రపంచ రికార్డులు సాధించడం పట్ల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉద్యోగులను సీఎం అభినందించారు. ప్రజా సహకారం, భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించగలిగినట్టు తెలిపారు. మంచి కార్యక్రమంలో ఇదో ముందడుగని ఆయన అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకుని పనిచేసిన తీరుకు అభినందనలు తెలిపారు. అర్ధరాత్రి రెండు గంటల నుంచే ప్రజలు యోగా చేసే కంపార్ట్‌మెంట్ల వద్దకు తరలిరావడం ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు. మూడు లక్షల మందికిపైగా యోగా సాధనలో పాల్గొనడం గొప్ప విషయంగా పేర్కొన్నారు. వేడుకల్లో పాల్గొన్న వారి లెక్కింపులో క్యూఆర్ కోడ్ స్కానింగ్ విధానం తిరుగులేని ఫలితాన్ని ఇచ్చిందన్నారు. సమీక్ష సమావేశంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రులు నారా లోకేశ్, కింజరాపు అచ్చెన్నాయుడు, పి.నారాయణ, వంగలపూడి అనిత, డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, గుమ్మడి సంధ్యారాణి, కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా యోగా

**అనకాపల్లి, -నవభూమి:-** జిల్లాలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఉద్యోగులు, విద్యార్థులు, వయోభేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం జిల్లాలో అన్ని మండల కేంద్రాలు, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో 6,500 చోట్ల ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలో 522 సచివాలయాల ఉద్యోగులు, 1,897 పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, వేర్వేరు వేదికలపై ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణరావు, సీపీవో రామారావు ఆధ్వర్యంలో కలెక్టరే





## అర్హులందరికి సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే

**గాండ్లపెంట, -నవభూమి:-** అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హామీ ఇచ్చారు. ఆయన శనివారం మండలంలోని మల్లమీదపల్లిలో మూడోరోజు శనివారం మనింటికి మన ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించారు. పంచాయ తీలోని కోటూరు, బనానచెరువుపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఇంటింటికెళ్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు లబ్ధిదారుల తో మాట్లాడి గృహాలు, పింఛన్లు, విద్యుత, రేషనకార్డులు తదితర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైనవారందరికి సంక్షేమ పథకాలన్నీ అందేలా చర్యలు తీసుకుం టామని, ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల ఇళ్ల వద్దకే వచ్చిసమస్యలు తెలుసుకుంటున్నాని, సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బాబురావు, ఎంపీడీఓ వెంకటామిరెడ్డి, వివిధ శాఖలాధికారులు, కన్వీనర్ కొండయ్య, ఎంపీపీ సోముశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ జయరాంక్రిష్టారెడ్డి, మాజీ సింగల్‌విండో అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ ప్రసాద్ , ఎంపీటీసీ భారతి, గంగాధర్, ప్రతాప్‌రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలున్నారు.

## దుకాణాల ఎదుట తొలగని రేకులు




**కొత్తచెరువు, -నవభూమి:-** మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలికి ఇరువైపులా ఉన్న ఆర్అండ్‌బీ స్థలాలలో నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించు కునేం దుకు రెవెన్యూ, ఆర్అండ్‌బీ, పంచాయ తీ అధికారులు మార్కింగ్ ఇచ్చారు. ఆ మార్కింగ్ కూడా పుట్టపర్తి రహదారి లో ఒక్కొక్కరికి ఒకరకంగా మార్కింగ్ ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయి. ఇదిలాఉండగా బుక్కపట్నం రహదారి కి ఇరువైపులా ఉన్న అక్రమ నిర్మా ణా ల తొలగింపు కోసం కూడా మార్కింగ్ ఇచ్చారు. అయితే ఇప్పటి వరకు అక్రమ నిర్మాణంలో భాగంగా దుకాణాల ఎదుట వేసిన రేకులను కూడా తొలగించుకోకపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడు తోంది. అలాగే ఇటీవల గ్రామపం చాయతీకి చెందిన షాపింగ్ కాంప్లెక్ గదులకు పంచాయతీ అధికారులు బహిరంగ వేలం పాట నిర్వహించారు.పంచా యతీ నిబంధనల ప్రకారం... వ్యాపార గదుల ను వేలం పాటలో దక్కిం చుకున్న వారు తమ షాపుల ఎదుట ఇతరులకు బాడుగకు ఇవ్వరాదు. ఎవరైనా ని బంధనలకు విరుద్ధంగా షాపుల ఎదుట బాడుగలకు ఇస్తే వారి గదుల వేలం సైతం రద్దు చేస్తామని తెలిపారు. అయితే పంచా యతీ అధికారులు ఆ నిబంధనలను తుంగలోకి తొక్కి, చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండడంతో వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యాపా రాలను కొనసాగిస్తున్నారనే విమర్శ లు ఉన్నాయి. దీంతో పంచాయతీ అధికారులు చెప్పేది ఒకటి చేసేది మరొకటి అని పలువురు బహిరం గంగా విమర్శలు వినిపిస్తున్నాయి. పంచాయతీ అధికారులకు మామూ ళ్లు ముట్టజెప్పి, గదుల ఎదుట ఏర్పాటు చేసుకున్న షాపులను తొలగించ డం లేదని, దీనికి కొందరు అధికారులు మద్దతు ఇచ్చారన్న ఆరోపణలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి షాపుల ఎదుట ఉన్న రేకుల షెడ్‌లను దుకాణాలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు. తద్వారా ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చూడాలని అంటున్నారు.

## యోగాతో మానసిక వికాసం



**నంబులపూలకుంట, -నవభూమి:-** శారీరక, మానసిక వికాసానికి యోగా తోడ్పడుతుందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని గూటి బైలు గ్రామంలో వెలసిన ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తిమ్మమ్మ మర్రిమాను ప్రాంతంలో శనివారం అంత ర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కంది కుంట హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా చేయడం వల్ల దీర్ఘకాలిక జబ్బులు దూరమవుతాయని, మనిషి ఎంతో హుషారుగా ఉండవచ్చన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ పార్థసారథి, తహసీల్దార్ దేవేంద్రనాయక్, డిప్యూటీ ఎంపీడీఓ మాధవరెడ్డి, ఎంఈఓలు గోపాల్‌నాయక్, సుబ్బిరెడ్డి, యోగా మాస్టార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు సమయ పాలన పాటించాలి : ఎమ్మెల్యే



**ప్రొద్దుటూరు-నవభూమి:-** ప్రభుత్వ ఉద్యోగులు సమయ పాలన పాటించడంతోపాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. శనివారం ప్రొద్దుటూరు ఎంపీడీవో కార్యాలయం, గోపవరం పంచాయతీ కార్యాలయాలను ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి సిబ్బందితో మాట్లాడి సమస్యలపై వాకబు చేశారు. మండల పరిధిలో జరిగిన వివిధ అభివృద్ధి పనులను ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డి ఎమ్మెల్యేకు వివరించారు. గోపవరం పంచాయతీ ప్రగతిని కార్యదర్శి రామకృష్ణ ఎమ్మెల్యేకు వివరించారు.

## ఎవరికోసం ఈ భవనాలు?

**దేవనకొండ, -నవభూమి:-** మండలంలోని నేలతల మర్రి, దేవనకొండ, గ్రామాల్లో సచివాల భవనాలు పూర్తికాలేదు. 90శాతం పనులు చేసిన అనంతరం అలాగే వదిలేయడంతో అసాంఘిక కార్యక్రమాలుకు అడ్డాగా మారాయి. రైతుసేవా కేంద్రాల భవనాలది కూడా అదే పరిస్థితి. ఒక్కో భవనానికి రూ.23.94 లక్షలు మంజూర య్యాయి. నిర్మాణాలు అసంపూర్తిగానే నిలిచిపోయాయి. మండలంలో 20 రైతు సేవా కేంద్రాలకు గాను 8 పూర్తై, 12 భవనాల నిర్మాణాలు ఆగిపోయాయి. ఆరోగ్య కేంద్రాలదీ అదే దుస్థితి. దేవన కొండ మినహా మిగతా 18 చోట్ల భవనాలు నిర్మించాల్సి ఉండగా 3 ఆరోగ్య కేంద్రాలు మాత్రమే పూర్తయ్యాయి. అధికారులు స్పందించి భవన నిర్మాణాలను పూర్తిచేసి ఉపయోగంలోకి తేవాలని ప్రజలు కోరుతు న్నారు.



# యోగాతో ఆరోగ్యం



**ప్రొద్దుటూరు , -నవభూమి:-** యో గాతో మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక ఆరో గ్యం పదిలంగా ఉంటుందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. శనివారం అంత ర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు యోగాంధ్ర కార్యక్రమంను మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేప ట్టారు. అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూలు, టీటీడీ కళ్యాణ మండపంలో యో గాంధ్ర కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్తమాన కంప్యూటర్ సమాజంలో మనిషి జీవి తం ఎంతో బిజీ గా మారిందని అందువల్ల వ్యా యామానికి తగిన సమయం కేటాయించక పోవడంతో అనేక మానసిక శారీరక రుగ్మతలకు గురవుతున్నాడన్నారు. ఆర్డీవో సాయిశ్రీ, మున్సిప ల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్య దర్శి నంద్యాల కొండారెడ్డి, టీడీపీ పట్టణ అధ్య క్షుడు ఈవీ సుధాకర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్లు వద్దిబాలుడు, రామాంజనే యులు సుబ్బారావు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. గీతాశ్రమంలో జరిగిన యోగా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి పాల్గొన్నారు.ప్రొద్దుటూరులో యోగా దినోత్సవం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్థానిక ఐఎంఏ హాలులో వైద్యులు యోగాసనాలు వేశారు. ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ త్యాగరాజారెడ్డి, డాక్టర్ వరుణ్‌కుమార్‌రెడ్డి, ఇతర వైద్యులు పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర పశువైద్య కళాశాలలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మే 21 నుంచి జూన్ 21 వరకు నెల రోజులపాటు యోగా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసప్రసాద్, పశువైద్యులు రాజాకిశోర్, జీవన, తదితరులు పాల్గొన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రొద్దుటూరు మండలంలో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, టీడీపీ నాయకులు, ప్రజలు విద్యార్థులు భారీగా పాల్గొని యోగాసనాలు చేశారు. గోపవరం పంచాయతీ పరిధిలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, స్థానిక నాయకులు పట్నం లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు. కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని ఖాదర్‌బాద్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాన్ని చేపట్టారు.స్థానిక ఎస్ఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పాం దురంగన్‌రవి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ కృషితో ఐక్యరాజ్య సమితి జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ప్రజలు ఆరోగ్యం కోసం ప్రతి రోజు యోగా సాధన చేయాలని సూచించారు. అనంతరం ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీరకల్యాణ్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.యోగాను దినచర్యగా మార్చుకోవాలి ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యగా మార్చుకొని మా నసిక, శారీరక ఒత్తిళ్లను దూరం చేసుకోవాలని బద్వేలు ఆర్డీఓ చంద్రమోహన పేర్కొన్నారు. శనివారం 11వ అంతర్జాతీయ యోగాదినోత్స వంలో భాగంగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన పిలుపుమేరకు బద్వేలు పట్టణంలోని ఎస్‌బీవీ ఆర్ డిగ్రీకళాశాల మైదానంలో కనీవిని ఎరుగని రీతిలో సుమారు 5వేల మందితో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో చంద్రమోహనరెడ్డి, డీఎస్పీ రాజేం ద్రప్రసాద్, నియోజకవర్గ టీడీపీ ఇనచార్జి రితేష్ కుమార్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరసింహా రెడ్డి, తహసీల్దార్‌లు ఉదయభాస్కరరాజు, త్రిభు వనరెడ్డిలు పాల్గొని యోగాసనాలను చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన సూర్యనారాయణ రెడ్డి, కూటమి నాయకుడు బొజ్జా రోశన్న, ఆర్యవైశ్య కార్పొరేషన చైర్మన వెంకటసుబ్బయ్య, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్‌లు, హెడ్మాస్టర్లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.జమ్మలమడుగులో: మన జీవన విధానంలో యోగా ఒక భాగం కావాలని దాంతో ఎన్నో లాభాలు ఉన్నాయని మాజీ ఎమ్మెల్సీ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవగుడి నారాయణరెడ్డి సూచించారు. శనివారం జమ్మలమడుగులోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలలో, ఆలయాలు తదితర ప్రాంతాల్లో అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవంలో భాగంగా యోగాసనాలు చేశారు. జమ్మలమడుగు జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు ఆవరణలో జడ్జి భార్గవి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. జమ్మలమడుగు పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, వారి సిబ్బంది స్థానిక సెయింట్‌మేరీ హైస్కూలు మైదానంలో యోగాసనాలు చేశారు. ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో బీజేపీ మహిళా మో ర్చా నాయకురాలు మెరుగు అరుణకుమారి, మేకల ఆంజనేయులు, హెడ్మాస్టర్ జయలక్ష్మి, మోహన్, లక్ష్మిదేవి యోగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ దినోత్సవాన్ని జరుపుకున్నారు. దేవగుడిలో కూటమి నాయకులు చదిపిరాళ్ల శివనారాయణరెడ్డి, డ్రిల్ మాస్టర్లు, మార్కెట్‌యార్డు ఛైర్మన్ సింగంరెడ్డి నాగేశ్వరరెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు యోగా చేశారు.మైదుకూరు రూరల్‌లో: ప్రతి ఒక్కరూ యో గా చేయడం వలన ఆరోగ్యంతో పాటు ఆనం దంగా ఉంటుందని యోగా గురువు డాక్టర్ కృష్ణారెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని అధికారులు, ప్రజలు ఘ నంగా నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దా ర్ రాజసింహ్మానరేంద్ర. మున్సిపల్, చైర్మన్ మాచనూరు చంద్ర, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ పట్ల చెడ్డపేరు లేకుండా సేవలందించాలి




**జమ్మలమడుగు, -నవభూమి:-** రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బందిపై చెడ్డపేరు లేకుండా ఎప్పటికప్పుడు వివిధ సమస్యలపై వచ్చిన ప్రజలకు వెనువెంటనే న్యాయబద్ధంగా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ సూచించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఆర్డీవో కార్యాలయ సభాభవనంలో డివిజన్‌స్థాయిలో రెవెన్యూడే కార్యక్రమం, సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అన్ని శాఖల కన్నా రెవెన్యూ శాఖ చాలా ఉన్నతమైందన్నారు. రెవెన్యూ శాఖలో కిందిస్థాయి నుంచి ప్రజలకు ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారంలో ముందుండాలన్నారు. ప్రభుత్వం రెవెన్యూ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ దినోత్సవాన్ని రాష్ట్రమంతటా జరుపుకోవడం జరిగిందన్నారు. అనంతరం డివిజన్ పరిపాలన అధికారి ఇక్బాల్‌బాష మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం సేవలు అందించడమే రెవెన్యూ శాఖ లక్ష్యమన్నారు. అనంతరం ఆర్డీవో సాయిశ్రీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. జమ్మలమడుగు డివిజన్ పరిధిలో గతంలో రెవెన్యూ శాఖలో పనిచేసిన రిటైర్డు ఉద్యోగులు సుబ్బారెడ్డి, పుల్లారెడ్డిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్లు శ్రీనివాసరెడ్డి, లక్ష్మీనారాయణ, మహబూబ్‌బాష, గురప్ప, డిప్యూటీ తహసీల్దార్లు నిజాముద్దీన్, డివిజన్‌స్థాయిలోని రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.పెద్దముడియంలో : అధికారులపై నమ్మకంతో వచ్చే ప్రజలకు నిస్వార్థంగా సేవకులుగా పనిచేద్దామని ఆర్డీఓ సాయిశ్రీ అన్నారు. మండల కేంద్రం పెద్దముడియంలోని తహ సీల్దారు కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఆర్డీవో సాయిశ్రీ హాజరై మాట్లాడుతూ వివిధ సమస్యలతో కార్యాలయానికి వచ్చే ప్రజలకు గౌరవంగా సమాధానం చెప్పి వారి సమస్యలకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు బాల నరసింహులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.రాజుపాలెంలో : కాలానుగుణంగా రెవెన్యూలో అనేక మార్పులు జరుగుతాయని తహసీల్దారు జి.వెంకటేశ్వర్లు అన్నారు మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామ సచివా లయంలో శుక్రవారం రెవెన్యూ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు మనోహర్‌రెడ్డి, ఆర్ఐ హుసేనరెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.ముద్దనూరులో:స్థానిక తహసీల్దారు కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దారు వరదకిశోర్‌రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అందులో భాగంగా సీనియర్ వీఆర్వో తిరుమలప్పను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పోరాటాలకు సిద్ధం

**ఆస్పరి, -నవభూమి:-** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ కార్యదర్శివర్గ సభ్యుడు రామచంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గిడ్డయ్య పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని కైరుప్పల గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్, పెట్టుబడి వ్యవస్థకు కొమ్ము కాస్తోందని ఆరోపించారు. మోదీ మూడోసారి అధికా రంలోకి వచ్చాక మైనార్టీలు, ఆదివాసులు, దళితులు, మహిళలపై దాడులు పెరిగిపో యాయన్నారు. మోదీ ఏకపక్ష నిర్ణయంతో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. అధికారం లోకి వస్తే విదేశాల్లోని నల్లధనాన్ని డబ్బును బయటకు తెచ్చి, పౌరుల ఖాతాల్లో రూ.15 లక్షల చొప్పున జమ చేస్తామని, ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. జిల్లాలోని పెండింగ్‌ల ప్రాజెక్టులు వేదవతి, గుండ్రేవుల రిజర్వాయర్, ఆర్‌డీఎస్ కుడి కాలువలకు భారీగా నిధులు కేటాయిం చాలన్నారు. అనంతరం కైరుప్పల కమిటీ సభ్యులుగా వీరేష్, ఖాసిం, వీరేష్‌ను ఎన్నుకున్నారు. నాగేంద్రయ్య, విరుపాక్షి, కృష్ణమూర్తి, రాజశేఖర్, కైరుప్పల ఉప సర్పంచ్ వెంకటేష్, బడేసాబ్, రమేష్, రంగప్ప తదితరులు పాల్గొన్నారు.




## పార్క్ స్థలాన్ని ఖాళీ చేయాలి



**కల్లూరు,-నవభూమి:-** కల్లూరు అర్బన 19వ వార్డులో పార్క్ స్థలాన్ని తక్షణమే ఖాళీచేయాలని జాయింట్ కలెక్టర్ బి.నవ్య హెచ్చరించారు. శనివారం 19వ వార్డు నాలుగో తరగతి ఉద్యో గుల కాలనీ ఎల్‌పీ నెంబరు 116-89లో అన్యాక్రాంతమైన పార్క్ స్థలాన్ని నగరపాలక కమిషనర్ రవీంద్రబాబు, ఆర్డీఓ సందీప్‌లతో కలిసి జేసీ పరిశీలించారు. పార్క్ స్థలంలో నివాసముంటున్న వారితో మాట్లాడి వారి సమస్యలు విన్నారు. పార్క్ స్థలంలో నివాసాలు ఏర్పాటు చేయ డం కోర్టు ఆదేశాలకు విరుద్ధమని ఖాళీ చేయాలని వివరించారు. అక్కడ ఉన్న ప్రజల అభ్యర్థన మేరకు గృహాలకోసం దరఖాస్తు చేసు కుంటే అర్హతలను బట్టి మంజూరు చేస్తామని జేసీ తెలిపారు. అన్యా క్రాంతమైన పార్క్ స్థలం స్థితిగతులను సర్వే చేసి పూర్తి వివ రాలతో నివేదిక ఇవ్వాలని రెవిన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశిం చారు. ఆమె వెంట సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్, వీఆర్వోలు ఉన్నారు.

## నెల్లూరు రైల్వే కోర్టుకు మాజీ మంత్రి



**నెల్లూరు, -నవభూమి:-** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని ఈరోజు (గురువారం) నెల్లూరు రైల్వే కోర్టులో పోలీసులు హాజరుపర్చారు. ముత్తుకూరు సమీపంలో అనధికార టోల్ గేట్ల ఏర్పాటు కేసులో కాకాణి ఏ1 ముద్దాయిగా ఉన్నారు. ఈ కేసులోని కాకాణని పోలీసులు కోర్టులో హాజరుపర్చగా.. వాదనలు కొనసాగుతున్నాయి. అయితే గత ప్రభుత్వ హయాంలో తన నియోజకవర్గంలో కృష్ణపట్నం పోర్టుకు వెళ్లే మార్గంలో టోల్‌గేట్‌ను ఏర్పాటు చేసి కోట్ల రూపాయలను కాకాణి వసూలు చేసినట్లు పోలీసుల విచారణలో బయటపడింది. ఒక్కో వాహనం నుంచి రూ. 10 వేల నుంచి రూ.20 వేల వరకు వసూలు చేశారని విచారణలో తేలింది.దీనిపై ముత్తుకూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అవగా.. ఏ1గా కాకాణి ఉన్నారు. అలాగే మరో పది మంది అనుచరులపై కూడా కేసు నమోదు అయింది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాకాణిని పీటీ వారెంట్‌పై రైల్వే కోర్టులో హాజరుపర్చగా.. విచారణ అనంతరం ఆయనను తిరిగి సెంట్రల్ జైలుకు పోలీసులు తరలించనున్నారు. కాగా.. మాజీ మంత్రి ఇప్పటికే మూడు కేసుల్లో నిందితుడిగా ఉన్న విషయం తెలిసిందే. క్వార్ట్జ్ అక్రమ తవ్వకం, రవాణా.. అక్రమ గ్రావెల్ తవ్వకాలు, ఫొటోల మార్ఫింగ్ తదితర కేసుల్లో నిందితుడిగా ఉన్న కాకాణి.. నెల్లూరు సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.మరోవైపు సర్వేపల్లి రిజర్వాయర్‌లో గ్రావెల్ అక్రమ తవ్వకాలు, అనుమతుల కోసం అక్రమ మార్గాలు అనుసరించడం, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి సంతకం ఫోర్జరీ తదితర ఆరోపణలపై నమోదైన కేసులో ఏ2గా ఉన్న కాకాణికి కోర్టు రిమాండ్ విధించింది. ఈ వ్యవహారంపై వెంకటాచలం పోలీసుస్టేషన్‌లో 2021 జూన్ 21న నమోదైన కేసు ఆధారంగా ఈ ఏడాది ఫిబ్రవరి 15న సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ1గా నిరంజన్‌రెడ్డి ఉండగా, ఏ2గా కాకాణి గోవర్ధరెడ్డి పేరు నమోదు చేశారు. అంతే కాకుండా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఫోటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారంటూ కాకాణిపై కేసు నమోదు అయ్యింది.ఇక క్వార్ట్జ్ అక్రమాలు, భారీ పేలుళ్ల పదార్థాల వినియోగం, అట్రాసిటీ కేసులోనూ కాకాణి ఏ4 నిందితుడిగా ఉన్నారు. ఈ కేసులో కాకాణికి కోర్టు రిమాండ్ విధించడంతో ఆయన నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి పలుమార్లు కాకాణికి నోటీసులు ఇచ్చినప్పటికీ స్పందించకపోగా పోలీసుల నుంచి తప్పించుకుని తిరిగారు. ఎట్టకేలకు బెంగళూరులో కాకాణిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. నెల్లూరు తీసుకువచ్చి వెంకటగిరి కోర్టులో హాజరుపర్చగా.. ఆయనకు న్యాయస్థానం రిమాండ్ విధించింది.

## యోగా నిత్యకృత్యం కావాలి



**తిరుపతి -నవభూమి:-** నిత్య జీవితంలో యోగా భాగం కావాలని కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఎస్వీయూ తారకరామా స్టేడియంలో చేపట్టిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో యోగాంధ్రకు 10 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వెల్లడించారు. భారతీయ సంస్కృతిలో యోగాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకునేందుకు దినచర్యలో యోగా భాగం కావాలని కోరారు. యోగాను పాఠ్యాంశాల్లో చేరాల్సి ఉందన్నారు. విద్యార్థులు స్నేహ పూర్వకంగా మెలగాలని, ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. యువత మద్యం, గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. అంతకు ముందు స్టేడియంలో మొక్కలు నాటారు. యోగాను ఉద్యమంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం మంచి పరిణామమని ఎస్పీ హర్షవర్ధన్‌రాజు అన్నారు. యోగా ద్వారా మనుషుల్లో సానుకూల, ఆరోగ్యకర దృక్పథం అలవడుతుందన్నారు. యువత సామాజిక రుగ్మతల నుంచి బయటపడాలన్నారు. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడుతూ పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన యోగాను భావితరాలకు అందించాలన్నారు.విజయవంతంగా యోగాంధ్ర జిల్లా స్థాయిలో ఎస్వీయూ తారకరామా స్టేడియం వేదికగా చేపట్టిన యోగాంధ్ర పక్కాగా, పకడ్బందీగా విజయవంతమైంది. కలెక్టర్ వేంకటేశ్వర్ నేతృత్వంలో వివిధ శాఖలు, అధికారుల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.